ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

శనివారం 27-12-2025 పేజీలు : 6

# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి

- కనివిని ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మమహా జాతర నిర్వహణ
- శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులు
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి
- ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట
- ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు
- సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం
- పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం
- 930 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల్లోని విశేషాలకు శిల్పాలతో రూపం



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):
ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయని నిర్మాణ పనులు 200 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు.4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు.శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాద్ నుండి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర , పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియాబృందానికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూమేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను ఈసారి కొత్త రూపుతో..వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.

4 లో..

చెన్నారావుపేట డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి)ః స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గ్రామాలలో ఓటమిపాలైన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ, నేను ఎల్లవేళలా అండగా ఉంటామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ధైర్యం నింపేందుకు పరామర్శ యాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా ఓటమి చెందిన అభ్యర్థులకు, వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కోనాపురం గ్రామంలో చిలువేరు రవి (చిరంజీవి), ఖాదర్ పేటలో కూస రమ రవికుమార్, ఎల్లయ్యగూడెంలో కందికొండ విజయ్ కుమార్,బోజేర్వులో గడ్డల బిక్షపతి,ధర్మ తండలో బోడ బద్రు,శంకరం తండలో భూక్య స్వాతిశ్రీనులను పరామర్శించారు.

# భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తా

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





4 లో..

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా ముందంజ

సాకర మవుతున్న పేదల కలలు క్షేత్ర స్థాయిలో స్పష్టమైన పురోగతి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డీఎస్పీ సూర్యనారాయణ

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ కేంద్రంలోని గ్రామ పంచాయతి కార్యాలయం లో డి.ఎస్.పి సూర్యనారాయణ ఆధ్వర్యంలోసైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి సూర్యనారాయణ మాట్లాడుతూ ఫోన్ కాల్స్, వాట్సాప్ లింకులు, లాటరీలు, కేవైసీ పేరుతో వచ్చే మెసేజ్‌లు, నకిలీ బ్యాంక్ కాల్స్ ద్వారా మోసగాళు ప్రజల నుంచి డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పద లింకులు పంపితే క్లిక్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని, ఓటీపీ, ఏటీఎం వివరాలు, బ్యాంక్ పాస్‌వర్డ్‌లు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రజలు తమ చుట్టూ ఉన్నవారికి కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ




వెంకటేశ్వర్లు, ఎస్సై శశాంక్, మరియు మహదేవపూర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబెర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విబిజి రామ్జీబిల్లు రద్దు చేసిమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి బిల్లు అమలు చేయాలి

### వ్య కా సం. జిల్లా కార్యదర్శి కాకర్ల పద్మ, మండల అధ్యక్షులు కాకర్ల బాబు

**పాలకుర్తి డిసెంబర్ 26/ ప్రజా జ్యోతి/**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విబిజి రాంజీ బిల్లు రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను అమలు చేయాలని వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కాకర్ల పద్మ, మండల అధ్యక్షులు కాకర్ల బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలం లోని మంచిప్పుల గ్రామంలో శుక్రవారం విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలని నిరసన చేసి బిల్లు ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా పద్మ బాబు, మాట్లాడుతూ 2005లో యూపీఏ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీ ల ఐక్య పోరాటాల ద్వారా ఈ చట్టంన్ని సాధించుకు కున్నామని, విబిజి రామ్ జి బిల్లు చట్టం తో గ్రామాల్లో పేద ప్రజల పొట్ట కొట్టే కుట్ర ను బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణాలకు ఉపాధి కోసం వలస వెళ్లే కార్మికుల సంఖ్య తగ్గిందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా



కొనసాగించాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో బాణాల సోమయ్య, బాణాల మల్లయ్య, కాకర్ల సోమనర్సయ్య, సోమక్క, పాలడుగు యాదమ్మ, ఉదయ్,కాకర్ల వెన్నెల,రేణుక, ఇటిక లచ్చుమ్మ, ,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శత వసంతాలు పూర్తి చేసుకున్న సిపిఐ పార్టీ

### - జెండా ఆవిష్కరణ చేసిన జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ రావు



**వెంకటాపురం,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)ఆవిర్భవించి శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం కూడలిలో ఉన్న సిపిఐ దిమ్మ వద్ద ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ పుట్టి 100 సంవత్సరాలు గడిచినా పేద ప్రజలలో విశ్వాసం చెక్కుచెదరకుండా ఉన్నదని తెలియజేశారు. పార్టీ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2026 జనవరి 18న ఖమ్మంలో జరగబోయే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మిక సోదరులను,అన్నిప్రజాసంఘాలనాయకులను,సానుభూతిపరులన ు,అభిమానులను కోరారు. బహిరంగ సభకు మహిళలు ఎర్ర చీరలు,పురుషులు ఎర్ర చొక్కాలు ధరించి అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు వారికి తోచిన సహాయం అందించాలని,మా కార్యకర్తలు తమ ఇళ్ల వద్దకు వచ్చి విరాళాలు సేకరిస్తారని,అందుకు మీరు స్పందించి కమ్యూనిస్టులకు మీకు తోచిన సహాయం అందించాలని కోరారు. పేదలకు అన్యాయం జరిగితే ఎదిరించేది కమ్యూనిస్టు పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్సి కట్ల రాజు,ఆనారాయణ,బొల్లె నరసింహరావు,అప్పాల సత్యం,లక్ష్మీనారాయణ,మహిళా కార్యకర్తలు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఓసీల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలి

### - తెలంగాణ ఓసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు



**వెంకటాపురం,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిధి గృహం ఆవరణలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఓసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఓసి సింహ గర్జన వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఓసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ..ఓసిసామాజికవర్గంలోరాజులు,రెడ్లు,కమ్మ,ఎలమ,బ్రాహ్మ ణ,ఆర్యవైశ్య తదితర ఆరు కులాలు ఉన్నాయని,అగ్రవర్ణాలలో కూడా అత్యంత పేదవారు కూడా ఉన్నారని అన్నారు. రాజ్యాంగం రాసుకొని చాలా సంవత్సరాలు గడిచినప్పటికీ ఈ సామాజిక వర్గాలకు ఎటువంటి రిజర్వేషన్లు కానీ,ఉద్యోగాలు కానీ,లేక చాలా వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న ఓసి సామాజిక వర్గానికి ఒరుగుతున్నది ఏమీ లేదని,ఈ సామాజిక వర్గాలలో పేదవారికి రిజర్వేషన్లలో పెంపు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగ్రకులాల్లోని పేదలకు న్యాయం జరగాలంటే ప్రభుత్వాలు దిగి రావాలని అందుకు జనవరి 11న ఆదివారం సాయంత్రం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం హనుమకొండ మహానగరంలో ఓసీల సింహగర్జన మహాసభను నిర్వహిస్తున్నామని,ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఓసి జాయింట్టెక్షన్ కమిటీ,ఆయా ఓసి కుల సంఘాలు,మహిళా సంఘాలు,పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కొమరెల్లి భూమి రెడ్డి,ములుగు జిల్లా రెడ్డి సంఘం మహిళ అధ్యక్షులు రెడ్డి సంధ్యారెడ్డి,నాగారం అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి,వెలిగందుల మాధవ్,వెంకటాపురం మండలఓసిసామాజికవర్గనాయకులు,వేల్పురిలక్ష్మీనారాయణ,సూరపునే ని నాగేశ్వరరావు,పోలిన నవీన్ కుమార్,పుల్లారావు,బచ్చు పూర్ణచందర్,సోమశేఖర్,వేల్పూరి రాజేష్,మోదాల సంతోష్,వేల్పూరి శ్రీనివాస్,పిట్ట సాయిబాబు,నరసింహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించకపోతే అనర్హత వేటు తప్పదు

### - ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్

**పర్వతగిరి,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలు తప్పకుండా తెలియజేయాలని వరంగల్ జిల్లా పర్వతగిరి మండల అభివృద్ధి అధికారి మాలోత్ శంకర్ నాయక్ తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ తమ ఎన్నికల ఖర్చుల పూర్తి వివరాలను( లిఖితపూర్వకంగా ) తప్పనిసరిగా సమర్పించాలని, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోపు ఖర్చుల వివరాలు సమర్పించకపోతే, ఎన్నికల్లో గెలుపొందినప్పటికీ అభ్యర్థులు అనర్హతకు గురయ్యే అవకాశం ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు. పోటీ చేసిన అభ్యర్థులు అలసత్వం వహించకుండా వెంటనే తమ ఖర్చుల వివరాలు సంబంధిత కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు అత్యంత కీలకమని పేర్కొన్నారు.



# నూతన సర్పంచ్ దూలం మమత సతీష్ లకు కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

**కొడకండ్ల, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :**
కొడకండ్ల గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన దూలం మమత సతీష్ గౌడ్ ను శుక్రవారం పలు కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కొడకండ్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి సర్పంచ్ దంపతులను ఘనంగా సన్మానించి, పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ వార్డు సభ్యులు కోల స్వప్న, పిల్లల కనకదుర్గ లను ఘనంగా సన్మానించారు. అనంతరం మాల కమ్యూనిటీ భవనంలో కుల సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ దంపతులు దూలం మమత సతీష్ లను ఘనంగా సన్మానించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ కమ్యూనిటీ భవనంలో మాజీ ఎమ్మెల్యే కుందూరు మధుసూదన్ రెడ్డి కుమార్తె అయిన ఎన్.ఆర్.ఐ కూతురు స్వర్ణ దామోదర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ దంపతులతో పాటు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దూలం మమత సతీష్ మాట్లాడుతూ



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కూతురు స్వర్ణ దామోదర్ రెడ్డి యాదవ సంఘం వారి లింగమంతుల గుడికి లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఓసి సింహ గర్జన సభను విజయవంతం చేయండి

**ఏటూర్ నాగారం 26 ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 11వ తేదీన నిర్వహించే ఓసి సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు ఈ సందర్భంగా ఓసి సింహ గర్జన జిల్లా గౌరవ అధ్యక్షుడు భూమిరెడ్డి మాట్లాడుతూ ఓసీల జనాభా ప్రాతిపదికన రావలసిన హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని కోరారు పేర్కొన్నారు. ఓసీ ల్లో కూడా అనేకమంది నిరుపేదలు ఉన్నారని వివరించారు భారీ బహిరంగ సభకు ఓసీలు లక్షలాదిగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సంధ్య రెడ్డి వివిధ సంఘాలకు చెందిన నాయకులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు సూరపనేని నాగేశ్వరరావు ఘనపనేని శ్రీనివాస్ తుమ్మ మల్లారెడ్డి



మోహన్ రెడ్డి సూర్యనారాయణ శర్మ నూక ప్రభాకర్ బోలసాని గౌరీ శంకర్ నాగేశ్వరరావు శర్మ బచ్చు సతీష్ కోనేరు నగేష్ చావా భాస్కర్ బచ్చు సత్యనారాయణ వెల గందుల మాధవ్ సిరిపురం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గవిచెర్ల క్రాస్ రోడ్ లో 'వి మోడల్ రైతు చికెన్ బజార్' ప్రారంభం

**- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేట గవిచెర్ల క్రాస్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'వి మోడల్ రైతు చికెన్ బజార్' శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు వ్యక్తిగత సహాయకులు(పిఏ) నాగినేని సంపత్ రావు నూతనంగా ఏర్పాటు చేసిన 'వి మోడల్ రైతు చికెన్ బజార్, కర్రి పాయింట్ బిర్యానీ' సముదాయాన్ని ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం షాప్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంపత్ రావు మాట్లాడుతూ, సంప్రదాయ రుచులతో పాటు నాణ్యమైన పదార్థాలతో తయారు చేసిన బిర్యానీ, వివిధ రకాల మాంసాహార, శాకాహార కర్రీలను వినియోగదారులకు అందించనున్నట్లు తెలిపారు. పరిశుభ్రత, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ సరసమైన ధరలకు వంటకాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడించారు. ఈ



ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, బిజెపి మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి అర్జున్, బక్కి రంజిత్, అరె కార్తీక్, కందిమల్ల మహేష్, మంద శ్రీను, తిరుపతి రెడ్డి, కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్, సిద్ధం నరేష్, బి నాగరాజు, గంద్రాతి కుమార్, నాయిని అశోక్, మండల పరుశు రాములు, మోహన చారి, పెరుమాండ్ల రమేష్, ఆకుల వెంకన్న, వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, స్థానికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందుల పంపిణి

**చెన్నారావుపేట డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**



చేన్నరావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచితముగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగినది దీనికి ముఖ్యఅతిథిగా కోనాపురం సర్పంచ్ మైదం రాకేష్, సీప్ సొసైటీ చైర్మన్ సిద్ధన రాజు, ఉప్పరపల్లి పివిసి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ మల్లారెడ్డి మరియు గొర్రెల పెంపకదారులు గోపాలమిత్ర కల్లెపు ప్రసాద్ మరియు రైతులు పాల్గొనడం జరిగినది

# ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు




**వరంగల్ సిటీ, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):**
తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రంగసాయిపేట శాఖ ఆద్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నగరంలోని రంగశాయిపేటలో సౌజన్య హైస్కూల్ లో శాఖ అధ్యక్షులు విలాసాగరం రామనాథం ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్స్ డే ను జరుపుకున్నారు. కార్యక్రమానికి అతిధులుగా వరంగల్ జిల్లా అధ్యక్షులు పి ధర్మరాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎండి సర్వర్ హుస్సేన్ మరియు రాష్ట్రస్థాయి నాయకులు పులి సారంగపాణి హాజరయ్యారు. కార్యక్రమంలో 80 సంవత్సరాల పైబడిన పెన్షనర్లను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ప్రభుత్వ సేవల్లో పెన్షనర్లు చేసిన కృషి అమూల్యమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో వారి పాత్ర మరువలేనిదని, వారి అనుభవం నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమం చివరలో పెన్షనర్ల సంక్షేమానికి సంబంధించి పలు అంశాలపై చర్చ జరగగా, ప్రభుత్వం మరింత సహకారం అందించాలని పలువురు కోరారు. సమావేశంలో పెన్షనర్ల రంగశాయిపేట శాఖ సెక్రెటరీ ఐలయ్య, వీరస్వామి, వెంకటేశ్వర్లు, మొగిలి, నరసయ్య మరియు స్థానిక పెన్షనర్స్ అధిక పాల్గొన్నారు.

# జాతీయ సెమినార్ లో ప్రశంసా పత్రం అందుకున్న పోగు అశోక్

**కొడకండ్ల, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** జాతీయ విద్య పరిశోధనా మరియు శిక్షణ సంస్థ న్యూఢిల్లీ వారిచే నిర్వహించబడిన జాతీయ సెమినార్ లో వరంగల్ నగరంలో ప్రభుత్వ పాఠశాల కరీమాబాదులో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన పోగు అశోక్ పాల్గొని ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎన్సీఈఆర్టీ న్యూఢిల్లీ వారు ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో నిర్వహించే విద్యా సదస్సులలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ప్రొఫెసర్లు, లెక్చరర్లు, టీచర్లు పరిశోధనా పత్రాలు సమర్పిస్తారు. ఇందులో ఉపాధ్యాయుడు అశోక్ సమర్పించిన పరిశోధన పత్రం తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపిక అయినది. ఇందులో భాగంగా డిసెంబర్ 22 నుండి 24 వరకు ఎన్సీఈఆర్టీ వారి ఆధ్వర్యంలో రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అజ్మీర్ రాజస్థాన్ లో జరిగిన జాతీయ సదస్సులో పోగు అశోక్ పాల్గొని తన పరిశోధన పత్రాన్ని సమర్పించాడు. "ఎన్ హన్సింగ్ ట్వంటీ ఫస్ట్ సెంచరీ స్కిల్స్ ఇన్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్" అనే అంశంపై ప్రోగ్రాం పరిశోధన పత్రాన్ని సమర్పించారు. గతంలో రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి సెమినార్లు వరుసగా ఆరుసార్లు ఎంపికై పరిశోధన పత్రాలు సమర్పించడం కాకుండా గత సంవత్సరం జరిగిన జాతీయస్థాయి సదస్సులో కూడా పాల్గొని పరిశోధన పత్రాన్ని సమర్పించాడు. ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రొఫెసర్ దినేష్ ప్రసాద్ సక్లాన్, జాయింట్ డైరెక్టర్ ప్రకాష్ చంద్ర అగర్వాల్, ఎన్సీఈఆర్టీ అజ్మీర్ ప్రిన్సిపాల్ సుచిత ప్రకాష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి సెమినార్ లో పాల్గొన్న అశోక్ ని ఎస్సీఈఆర్టీ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ గాజర్ల రమేష్, డిఇఓ రంగయ్య నాయుడు, ఏ ఎం ఓ సుజన్ తేజ డి.ఎస్.ఓ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి

- కనివిని ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మమహా జాతర నిర్వహణ
- శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులు
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి - ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట
- ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు
- సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం
- పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం
- 930 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్పాలతో రూపం





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయని నిర్మాణ పనులు 200 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు.4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు.శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాద్ నుండి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర , పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియాబృందానికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూమేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను ఈసారి కొత్త రూపుతో..వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుండి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు.

ఈసారిఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూలేని విధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వన దేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలువనుందని,ఈ పనులకే ప్రభుత్వం రూ.101 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని అన్నారు.పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని,ఒకే లైన్ లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు.పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వంలో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపు వాడుకున్నా రని తెలిపారు.

సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని,తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతిపనిని కుడినుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయి అని వివరించారు.ఆదివాసీ పూజారుల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు.ఈ పనులు తుదిదశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయన్నారు. గతంలో రేవంత్ రెడ్డి పాద యాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు.

ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్నిపునర్నిర్మిస్తామని మాటఇచ్చినేడు నిలుపుకుంటున్నారని తెలిపారు.ఇందులో భాగంగా ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులనువేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు.గత ప్రభుత్వం హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు చేసిందని,ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతుందని చెప్పారు. చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు.గద్దెల ప్రాంగణాన్ని చారిత్రకకట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు.వీటిమధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు,30 అడుగుల వెడల్పుతో 5 స్వాగత తోరణాలుంటాయని వివరించారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు.వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

**శిలలపై ఆదివాసీల సంస్కృతి పెద్దపీట వేస్తున్నాం..**

శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపైచిహ్నాలుగా బొమ్మలుగా వివరించామని, ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు.

దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి 7 వేల బొమ్మలు ఉంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారని, స్థపతులు శివనాగిరెడ్డి,డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారు అని చెప్పారు.సమ్మక్క- సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు.గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులుచేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి,వెదురు,బూర్గ, వేప,ఇప్ప,కస్తు వంటి 12 రకాల చెట్లు,140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటుతున్నామని అన్నారు.

**పనుల వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష..**

మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగ వంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తుంది.పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.ఏది అవసరంపడిన వెంటనేతెప్పిస్తు న్నారు.అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి ప్రతి రోజు పనుల వేగవంతంపై అడిగి తెలుసుకుంటు న్నారు.ప్రస్తుతంపనులుతుదిదశలోఉన్నాయి.త్వరలో అన్ని పనులు పూర్తి అవుతాయి. మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేకదృష్టి సారించారు.

మంత్రులబృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్,ఈఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు,స్థపతి శివనాగిరెడ్డి,మైపతి అరుణ్ కుమార్,పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో జిల్లా ముందంజ

**సాకర మవుతున్న పేదల కలలు క్షేత్ర స్థాయిలో స్పష్టమైన పురోగతి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26 ( ప్రజాజ్యోతి ) :** నిరుపేదలకు నిలువ నీడ కల్పించాలన్న సంకల్పం తో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా జిల్లాలో లబ్ధిదారులకు మంజూరు అయిన ఇళ్లను వేగవంతంగా నిర్మాణం అయ్యేలా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధ వహించడం తో నేడు మంజూరు అయిన ప్రతీ ఇళ్ళు నిర్మాణంలో వివిద దశల్లో సాగుతున్నాయి. మంజూరు అయిన ఇళ్లను త్వరగా గ్రౌండింగ్ చేస్తూ రాష్ట్ర స్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలబడేందుకు చేసిన కృషి **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాటల్లోనే:**ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంత ఇళ్ల కల నెరవేర్చడం కోసం పక్క కార్యాచరణ తో ముందుకెళ్ళాము. నిరుపేదలకు మాత్రమే లబ్ది చేకూరెలా అర్హులైన వారిని ఎంపిక చేయడం నుండి మెదలు మంజూరు అయిన ప్రతీ ఇళ్ళు నిర్మాణ దశ లోకి వచ్చేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలను తూ. చ తప్పకుండ అమలు చేశాము. ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి పలుమార్లు రివ్యూ లు చేయడంతో పాటు లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యల వల్ల నేడు రాష్ట్ర స్థాయిలో గ్రౌండింగ్ లో జిల్లా ప్రథమ స్థానం లో నిలబడింది. నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేయడంతో పాటు పథకం ప్రారంభించినప్పటి నుండి మండల స్పెషల్ అధికారులను, తహసీల్దార్ లను, సంబంధిత శాఖ అధికారులను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి పరిశీలన కు పంపడం వల్ల మంజూరు అయిన ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా అయ్యాయి. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టడానికి, ఇందిరమ్మ కమిటీల సహకారం కూడా దోహద పడిందన్నారు. జిల్లాల్లో రెండు విడతల్లో 5834 ఇళ్ళు మంజూరు కాగా ఇప్పటివరకు 5206 ఇళ్ళు నిర్మాణ దశ లో ఉండగా 33 ఇళ్ళు పూర్తి అయ్యాయి. 4499 మంది లబ్ధిదారులకు వివిధ దశల వారీగా డబ్బులు పడ్డాయి. ప్రభుత్వం చేపట్టే ప్రతీ సంక్షేమ పథకం ప్రతీ గడపకు చేరేలా పక్క కార్యాచరణ రూపొందిస్తూ వివిధ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో కూడా పక్కాగా అమలు అయ్యేందుకు నిరంతర పర్యవేక్షణ మూల కారణమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.

## బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ పునఃప్రారంభించిన మంత్రి సీతక్క





**ఏటూర్ నాగారం డిసెంబర్ 26 ప్రజా జ్యోతి :** ములుగు జిల్లాలోని పస్ర తాడ్వాయి మద్యలో జలగలంచ వాగులో అటవీ శాఖ వారు ఏర్పాటు చేసిన పర్యాటక ప్రాంతం బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ ను శుక్రవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పునఃప్రారంభించారు. ములుగు జిల్లా అంటేనే పర్యాటకులకు నిలయం ములుగు జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల్లో బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ ఒకటని ఇక్కడ పర్యాటకులకు కనువిందు కలిగించే ప్రదేశాలు సందర్శకులను ఆకర్షించే విధంగా ఉంటాయని పర్యాటకులు బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ ను సందరించండి అని మంత్రి సీతక్క కోరారు.మంత్రి సీతక్క వెంట జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలపై అత్యుత్సాహమెందుకుకాంగ్రెస్ ప్రభుత్వానికి మరో 3 ఏళ్ల గడువుంది

**హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు సిగ్గు చేటు**

**10 ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలయ్యాయ్**

**బీఆర్ఎస్ నేతలా ప్రజా పాలన గురించి మాట్లాడేది**

**మీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడే మాట్లాడలేక ఫాంహౌస్ లో ఉంటున్నాడు**

**దమ్ముంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరై మాట్లాడేలా ఒప్పించండి**

**యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**



**వర్ధన్నపేట డిసెంబర్ 26, ప్రజా జ్యోతి :** పూర్తిగా అబద్ధాలతో 10 ఏళ్లు ప్రజలను మోసం చేసిన బీ.ఆర్.ఎస్ పార్టీకి, ఆ పార్టీ నేతలు ఇంకా ఏ మాత్రం సిగ్గు లేకుండానే వ్యాఖ్యలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై బీ.ఆర్.ఎస్ నేతలు చేస్తున్న . వ్యాఖ్యలకు కౌంటర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం అబద్ధాలతో ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకున్న బీ.ఆర్.ఎస్ కు అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పి ఫాం హౌస్కే పరిమితం చేసినా బుద్ధి రాలేదని అన్నారు. అంతేగాక ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క చోట కూడా గెలవలేకపోయినా కనీసం డిపాజిట్ రాకుండా రాష్ట్ర ప్రజలు సుస్పష్టమైన తీర్పును ఇచ్చినట్లు యాకాంతం గుర్తు చేశారు. ప్రజలు మెచ్చి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చిన తర్వాత పనికిరాని వ్యాఖ్యలు చేస్తున్న ప్రతి సందర్భంలోనూ ప్రజలు బీ.ఆర్.ఎస్ ను కోలుకోని దెబ్బ తీస్తున్న ఏ మాత్రం. సిగ్గు లేకుండా మాట్లాడుతూనే ఉన్నారని యాకాంతం అన్నారు. గత 10 ఏళ్ల పాలనలో బీ.ఆర్.ఎస్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని హామీలు అమలు చేశారో దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్ధమా ..? అని ఈ సందర్భంగా సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేస్తున్న పెద్ద పెద్ద నేతలు ముందు వారికి ఏ మాత్రం తెలంగాణ ప్రాంత ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉన్నా మీ పాలనలో ఇచ్చిన దళితుడిని సీఎం చేస్తానని చెప్పిన మొదటి హామీ నుండి మొదలు కోని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వరకు అన్ని అంశాలపై మీ తప్పిదాలను ఒప్పుకుని కాంగ్రెస్ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని పూర్తి కాలం వరకు వేచి చేసి అప్పుడు మాట్లాడాలని అన్నారు. ఏ మాత్రం అవగాహన లేని నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రిపై అవాకులు చెవాకులు పేలడం కాకుండా మీకు మీ పార్టీ అధినేత దగ్గర చనువు ఉంటే తెలంగాణ ప్రజల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని యాకాంతం అన్నారు. అంతేకాకుండా ఇటీవల ఆయన నీటి అంశంపై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరై రాష్ట్ర ప్రజలకు నీటి వాటాల అంశంలో జరిగిన అన్యాయ, న్యాయాలపై వాస్తవ అంశాలను ముందుంచేందుకు అసెంబ్లీకి వచ్చి ప్రజలు ఇచ్చిన ప్రధాన ప్రతిపక్ష హోదాను ప్రజల కోసం వినియోగించాలని యాకాంతం హితవు పలికారు.

# యాసంగికి చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామన్న

**ఎమ్మెల్యే గండ్ర సత్తన్న**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 25:** గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు నుంచి నీటిని దిగువకు యాసంగి పంటల సాగుకు నీటిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా యాసంగి పంట సాగు చేసుకునేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. గణపసముద్రం చెరువు నీటిని విడుదల చేయడం ద్వారా ఆయకట్టు పరిధిలోని పొలాలకుసరిపడా నీరు అందుతుందన్నారు. నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు రైతులకూ సమాన ప్రాధాన్యత ఇస్తూ సాగునీటి సరఫరా కొనసాగుతుందని, కాలువలు, డిస్ట్రిబ్యూటరీల నిర్వహణపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నీటి వృథా జరగకుండా పర్యవేక్షణ పెంచినట్లు పేర్కొన్నారు. రైతులే ప్రభుత్వానికి కేంద్రబిందువని, వారి సంక్షేమమే లక్ష్యంగా సాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు వారివెంట అధికారులు వివిధ గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులు నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నగరంపల్లి సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 25 :** రైతులు నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరంపల్లి సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ అన్నారు. శుక్రవారం నగరంపల్లి గ్రామంలో గొర్రెలు మేకల మందలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని నగరంపల్లి గ్రామ సర్పంచ్ కోడారి హైమావతి - ధనుంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలు మేకలకు ప్రతి సంవత్సరం మూడుసార్లు నట్టల నివారణ మందు త్రాగించాలని సూచించారు. పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నట్టల నివారణ మందుల వల్ల గొర్రెలు మేకలలో నట్టలను సమూలంగా నిర్మూలన జరుగుతుందని అదేవిధంగా జీవాలలో పునరుత్పత్తి సామర్థ్యం పెరిగి మరణాల శాతం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవులు కురుమలు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల గోస అధికారులు పాటించుకోవడంలేదు

**ఆదర్శ రైతు ఆకుల సుభాష్ ముదిరాజ్**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 25:** గణపురం మండలం ధర్మారావు పేట అదనపు గోదాం కు యూరియా వచ్చి రెండు రోజులైనప్పటికీ రైతులకు యూరియా పంపిణీ చేయక వ్యవసాయ అధికారులు రైతులకు ఎటువంటి సమాచారం ఇప్పటివరకు ఇవ్వకుండా వర్షాకాలం లాగానే ఈ వేసంగి కూడా యూరియా బస్తాలు రైతులకు సరైన సమయానికి అందివ్వక అటు ప్రభుత్వం ఇటు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని మాజీ ఆదర్శ రైతు ఆకుల సుభాష్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు ఒక రైతుగా నానా ఇబ్బందులు పడుతూ పంట సరిగా లేక దిగుబడి రాక కనీసం పెట్టుబడి లేక రైతు తెచ్చుకున్న అప్పు తీర్చే పరిస్థితిలో లేడు కనీసం ఇప్పటికైనా రైతులకు ఎరువు బస్తాల కొరత లేకుండా చూడాలని అటు అధికారులను ఇటు నాయకులను కోరారు గతంలో 2009లో ఇటువంటి ఎరువుల కొరత ఏర్పడ్డ సందర్భంలో ప్రతి రైతుకు ఒక పాస్ బుక్ ఏర్పాటు చేసి వ్యవసాయ అధికారులు అప్పుడు ఆదర్శ రైతులుగా మేము రైతుకు ఇవ్వడం జరిగింది ఈ పాస్ బుక్ వల్ల ఏ రైతు ఎన్ని సార్లు ఎరువులు తీసుకున్నారని ఒక లెక్క ఉంటుంది అని తెలిపారు.

# ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం

**కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సమన్యాయం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ**




**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 25:** ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం గణపురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 75 మంది లబ్ధిదారులకు 75 లక్షల పైగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని కళ్యాణ్ లక్ష్మి పథకం వల్ల పేదింటి ఆడబిడ్డలకు రేవంత్ సర్కార్ అండగా నిలుస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్, గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# ఘనంగా మంచాల రణదేవ్ జన్మదిన వేడుకలు

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 27.12.2025:** జఫర్ గడ్ మండల కేంద్రానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పెద్ద కుమారుడు మంచాల రణదేవ్ జన్మదిన వేడుకలు తమ నివాసం లో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా రణదేవ్ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజా సేవలో ఉండే మా అమ్మానాన్నలకు తోడుగా బీదవారికి సహాయం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మంచాల చింటు యూత్ సభ్యులు కేక్ కట్ చేసి టపాసులు కాల్చి సంబరాలు చేశారు.



# ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ వేడుకలు



**రఘునాథపల్లి, డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి ):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 సంవత్సరం లోకి అడుగు పెట్టిన సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు,మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. అదేవిదంగా మండలంలోని వివిధ గ్రామాలలో సిపిఐ పార్టీ స్థానిక నాయకులు అంతా కలిసి సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, నాయకులు పసుల డానియల్, మడికంటి సోమన్న,తుడి శ్రీని వాస్,తుడి బిక్షపతి,రేణు బాబు, నాల్కపల్లి దానియెల్,ముప్పిడి ఎల్లయ్య,బిర్రు నాగేష్,సురుగు రమేష్, పండగ మల్లేష్,గందె వెంకటేశ్వర్లు,గుండె సుధాకర్, నాల్కపల్లి దయాకర్,సుద్దాల శ్రీకాంత్,చాడా ఎల్లయ్య,యాదగిరి తదితరు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తా

**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**చెన్నారావుపేట డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి):**

స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గ్రామాలలో ఓటమిపాలైన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ, నేను ఎల్లవేళలా అండగా ఉంటామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ధైర్యం నింపేందుకు పరామర్శ యాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా ఓటమి చెందిన అభ్యర్థులకు, వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కోనాపురం గ్రామంలో చిలువేరు రవి (చిరంజీవి), ఖాదర్ పేటలో కూస రమ రవికుమార్, ఎల్లయ్యగూడెంలో కందికొండ విజయ్ కుమార్,బోజేర్వులో గడ్డల బిక్షపతి,ధర్మ తండలో బోడ బద్రు,శంకరం తండలో భూక్య స్వాతిశ్రీనులను పరామర్శించారు. అనంతరం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూఓటమి చెందిన అభ్యర్థులకు పార్టీలో భవిష్యత్తులో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని హామీ ఇచ్చారు.ప్రజాసేవయే లక్ష్యంగా ఇదే పోరాట స్ఫూర్తితో గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే మిమ్మల్ని ఆశీర్వదిస్తారని పిలుపునిచ్చారు.అధికార దుర్వినియోగం అధికార పార్టీ ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు, అధికారులు చాలా చోట్ల బిఆర్ఎస్ విజయాలను తారుమారు చేశారని మండిపడ్డారు.ఎన్నికల ఫలితాల పై కోర్టులో సవాల్ చేస్తామని న్యాయపరంగా చట్టబద్ధంగా పోరాడి గెలుస్తామని స్పష్టం చేశారు. పోలీసుల అరాచకాలకు అడ్డులేకుండా పోయిందన్నారు. విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడి ఫలితాలను తారుమారు చేసినా కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, బోడ బద్దు నాయక్, సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

**- డాక్టర్ వల్లే రాజుయాదవ్**



**సంగెం,డిసెంబర్26(ప్రజాజ్యోతి):**

మేకలు,గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకదారులు సద్వినియోగం చేసుకొవాలని మండల పశువైద్యాకారి డాక్టర్ వల్లె రాజు యాదవ్ అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ కన్నెబోయిన సంధ్య స్వామీతో కలిసి కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా 3200 జీవాలకు ఉచితంగా నట్టాల నివారణ మందులను వేశారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ రాజు మాట్లాడుతూ..క్రమం తప్పకుండా గొర్రెలు మేకలలో ప్రతి మూడుసార్లకి ఒకసారి నట్టల నివారణ మందు తాగించుకోవాలని దాని ద్వారా ఎటువంటి వ్యాధి బారిన పడకుండా ఉంటాయని వారన్నారు.స్థానిక సర్పంచ్ సంధ్య స్వామీ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గొర్ల పెంపకదారులు వినియోగించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అధికారి వేణుగోపాల్,పశు వైద్య సిబ్బంది శ్రీనివాస్,కమలాకర్,స్థానిక గొర్రెల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ మహిళ మృతి

**చెన్నారావుపేట, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం ఇదే గ్రామానికి చెందిన పల్లాటి సబిత (35) అనే మహిళ తన ఇంటి ఆవరణలో ఉన్న విద్యుత్ మోటార్ నడవకపోవడంతో నీటి లెవెల్ ను పోస్తుంది. ప్రమాదవశాత్తు విద్యుత్ మోటార్ కు ఉన్న తీగ ద్వారా విద్యుత్ ప్రసారం కావడంతో విద్యుత్ షాక్ కు గురైంది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త లింగమూర్తి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విద్యుత్ షాక్ తో తల్లి మృతి చెందడంతో ఇద్దరు కుమార్తెలు తల్లి మృతదేహం పై పడి రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

# ఆపదలో అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

**బాధితుడికి 9 లక్షల ఎల్ఓసి అందజేత**




**వర్ధన్నపేట డిసెంబర్ 26, ప్రజా జ్యోతి :**

ఆపదలో నేనున్నానటు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ ఎవరైనా అనారోగ్యంతో భాద పడుతు ఉన్న వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వెంటనే సిఎం రిలీఫ్ ఫండ్ ఇప్పిస్తున్న ఎమ్మెల్యే నాగరాజ. వర్ధన్నపేట్ నియోజకవర్గంలోని పంతిని గ్రామానికి చెందిన మేడిశెట్టి శ్రీధర్ అనారోగ్యం తో బాధపడుతు గుండె ఆపరేషన్ కొరకు నిమ్స్ హాస్పిటల్ లో చేరగా వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ వో సి 900000/ (తొమ్మిది లక్షలు)రూపాయలు ఇప్పించిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు. దీనికి సహకరించిన టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, మండల అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్. ఈ కార్యక్రమం లో కాంటెస్ట్ సర్పంచ్ అభ్యర్థి బండి మహేందర్, కాంగ్రెస్ నాయకులు చిర్ర శ్రీనివాస్ గౌడ్, వార్డ్ మెంబెర్ బరిగేల స్వామీ, దంసాని ఎల్లకుమార్, మేకల సుధాకర్, మదురి రాజు చిన్న, చిర్ర శ్రీధర్, వడిచర్ల సుమన్, బుల్లి రవి, మోడెమ్ సంతోష్, దంసాని, రాము, ఉప్పరి రాజు, దంసాని బాలు, సమ్మెట చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం

**-డిసెంబర్ 31 డీజేలకు అనుమతి లేదు-పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి హెచ్చరిక**

**-పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన ఎస్సై ప్రవీణ్ కుమార్-ధర్మారం పోలీస్ స్టేషన్ ను సందర్శించి,రికార్డుల పరిశీలన**



**ధర్మారం, డిసెంబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్):**

ధర్మారం పోలీస్ స్టేషన్ ను సీఐ ప్రవీణ్ కుమార్ తో కలిసి పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి శుక్రవారం రోజున తనిఖీ చేశారు.వార్షిక తనిఖీలో భాగంగా ధర్మారం పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన డిసిపి రాంరెడ్డి కి ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో డీసీపీకి స్థానిక పోలీస్ సిబ్బంది గౌరవ వందనం చేశారు.పోలీస్ స్టేషన్ లో మొక్కను నాటారు.ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నేర పరిశోధన లో గల వివరాలను పరిశీలించి, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడుతూ వారి ఫిర్యాదులను తొందరగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... డిసెంబర్ 31 తేదీన ప్రజలు పండగ వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రజలకు డిసిపి తెలియజేశారు.ఎవరు కూడా నిబంధనలు అతిక్రమించరాదని, మద్యం ప్రియులు మద్యం తాగి వాహనాలు నడపవద్దని కోరారు. డిసెంబర్ 31 రాత్రి డ్రంకన్ డ్రైవ్ టెస్టులు ఉంటాయని తెలిపారు.డీజే లకు అనుమతి లేదన్నారు.యువత మత్తు పదార్థాలకు, బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలని సూచించారు.యువత నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. డిసిపి వెంట సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ ఉన్నారు.